నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, జనవరి 16: నగరంలో ఏబీ స్విచ్‌లు, డీటీఆర్‌ల పనులు చేపడుతున్నందున శుక్రవారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్- 1, 2 ఏడీఈలు పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఎం లావణ్య గురువారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు.

- ఉదయం 9.30నుంచి 11.30గంటల వరకు ఆకుల శైలజ హాస్పిటల్, మంకమ్మ తోట, ఓల్డ్ లేబర్ అడ్డా, హనుమాన్ టెంపుల్, ధన్గర్ వాడి స్కూల్ ప్రాంతాలు
- మధ్యాహ్నం 1.30 నుంచి 3.30 గంటల వరకు సప్తగిరి కాలనీ, శివనగర్, ప్రగతి నగర్, రామాలయం, టెంపుల్ ఏరియా, హస్నాపూర్ కాలనీ, టెలిఫోన్ క్వార్టర్స్, మార్కండేయనగర్, సాయిబాబా టెంపుల్ ఏరియా, రాంనగర్
- ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సత్యనారాయణ స్వామి టెంపుల్, ఫిష్ మార్కెట్, బొబ్బిలి లక్ష్మయ్య అపార్ట్‌మెంట్ ఏరియా
- మధ్యాహ్నం 12నుంచి 1.30గంటల వరకు కోతిరాంపూర్ మొత్తం ఏరియా విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

న్యాయవాది అశోక్ మృతికి సంతాపం

కోర్టుచౌరస్తా, జనవరి 16: కరీంనగర్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మ్యాదరి అశోక్ (56) సోమవారం మృతిచెందగా, అతడి మృతికి సంతాపంగా గురువారం జిల్లా కోర్టు న్యాయవాదులు వారి విధులకు గైరాజరయ్యారు. జిల్లా కోర్టు హాల్‌లో కరీంనగర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రఘువీర్ ఆధ్వర్యంలో సంతాప సమావేశం ఏర్పాటు చేశారు. సీనియర్ న్యాయవాదులు ఆరెపల్లి మోహన్, గడ్డం లక్ష్మణ్, కొరివి వేణుగోపాల్, సర్దార్ రవీందర్‌సింగ్, లింగంపల్లి నాగరాజు, డమల్ల వీరస్వామి అశోక్ సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా జడ్జి బీ ప్రతిమ అశోక్ కుటుంబ సభ్యులకు న్యాయమూర్తుల పక్షాన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

పొద్దంతా కరెంట్ కట్

గంగాధర, జనవరి 16: మధురానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం పొద్దంతా కరెంటు లేకపోవడంతో గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, తిరిగి సాయంత్రం 4నుంచి 6.30గంటల వరకు అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. సమాచారం లేకుండా విద్యుత్‌శాఖ అధికారులు ఇష్టారీతిన కరెంట్ సరఫరాను నిలిపివేయడంతో ఇబ్బందిపడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని వారు కోరారు.

'శాతవాహన'లో మార్పునకు శ్రీకారం

- తనదైన ముద్ర వేసుకునేందుకు వీసీ ప్రత్యేక చర్యలు
- సిబ్బంది లేక తర్జన భర్జన
- కాంట్రాక్ట్ సిబ్బందికి అకాడమిక్ బాధ్యతలు

శాతవాహన యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ తనదైన ముద్ర వేసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు నెలల పూర్తి స్థాయిలో సిబ్బంది కార్యకలాపాలపై అవగాహనకు వచ్చిన ఆయన, 2025 సంవత్సరం ప్రారంభం నుంచి మార్పులను మొదలు పెట్టారు. ఈ క్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా రవికుమార్‌కు బాధ్యతలు కట్టబెట్టారు. ఆ తర్వాత ఒక్కో విభాగంలో మార్పులకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది.

-కమాన్ చౌరస్తా, జనవరి 16

పలువురికి బాధ్యతలు

కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్న డాక్టర్ హరికాంత్‌ను వీసీకి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ(ఓఎస్డీ)గా, ఉర్దూ విభాగంలో పనిచేస్తున్న హుమేరా తస్లీమ్‌ను శాతవాహన ఎస్టేట్ ఆఫీసర్‌గా, డాక్టర్ మహమ్మద్ జాఫర్‌ను డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్‌కి డైరెక్టర్‌గా, డాక్టర్ అబ్రారుల్ బకీని ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్‌గా, డాక్టర్ మనోహర్‌ను చీఫ్ వార్డెన్‌గా, మేనేజ్మెంట్ విభాగానికి బీవోఎస్‌గా, డాక్టర్ సరసిజను అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్‌గా, చైర్మన్ బీవోఎస్ కెమిస్ట్రీగా, డాక్టర్ శ్రీరంగ ప్రసాద్‌ను బిజినెస్ మేనేజ్మెంట్ శాఖ అధిపతిగా, డాక్టర్ శ్రీవాణిని ఎకనామిక్స్ శాఖ అధిపతిగా, విజయ ప్రకాశ్‌ను ప్రజా సంబంధాల అధికారిగా, ఇన్‌చార్జి ఆంగ్లశాఖాధిపతిగా, డాక్టర్ జోసెఫ్ రాజును ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌చార్జి శాఖ అధిపతిగా, డాక్టర్ ప్రసాద్‌ను మ్యాథమెటిక్స్ ఇన్‌చార్జి శాఖ అధిపతిగా, డాక్టర్ ఎస్ కిరణ్‌ని వృక్షశాస్త్ర ఇన్‌చార్జి శాఖ అధిపతిగా, డాక్టర్ అర్జున్‌ను ఇన్‌చార్జి కంప్యూటర్ సైన్స్ శాఖ అధిపతిగా నియమించారు. అలాగే, డాక్టర్ తిరుపతిని కోఆర్డినేటర్ కాన్ఫిడెన్షియల్ సెక్షన్ విభాగంలో, డాక్టర్ మనోజ్ కుమార్‌ని యూత్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా నియామక పత్రాలు అందజేస్తూ అందరూ బాధ్యతతో పనులు నిర్వర్తించాలని సూచించారు. అధ్యాపకేతర సిబ్బంది సంతోష్ కుమార్‌ను వీసీ వ్యక్తిగత కార్యదర్శిగా, మారుతిని వీసీ వ్యక్తిగత సహాయకులుగా, శ్రీకాంత్‌ను రిజిస్ట్రార్ వ్యక్తిగత సహాయకులుగా నియమించారు. అయితే, యూనివర్సిటీ రెగ్యులర్ ఫ్యాకల్టీగా ఉన్న తక్కువ సంఖ్యలో సిబ్బంది వాటిని కట్టబెట్టాల్సి ఉండగా, కాంట్రాక్ట్ సిబ్బందికి సైతం అకాడమిక్, ఆఫీస్ కేడర్‌లో బాధ్యతలు అప్పగించారు. దీంతో ఉద్యోగుల్లో రానున్న రోజుల్లో ఎవరికి ఏ పోస్టు లభిస్తుందో అన్న ఆసక్తి ఉద్యోగులు కనబరుస్తున్నారు.

కాంట్రాక్ట్ సిబ్బందికి బాధ్యతలతో నష్టమా..!

వీసీ ఉమేశ్‌కుమార్ కాంట్రాక్ట్ సిబ్బందికి పలు బాధ్యతలు అప్పగించడంతో పలువురు అధికారులు ఒక దశలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వీసీ నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో యూనివర్సిటీలో మార్పులు ఉంటాయని, రెగ్యులర్ సిబ్బందితో పాటు కాంట్రాక్ట్ సిబ్బందికి సైతం బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు. అన్నదే తడవుగా పదిహేను రోజులు గడవక ముందు ఆ పని చేస్తూ వచ్చారు. అయితే, గతంలో పలువరు కాంట్రాక్ట్ సిబ్బందిని అందలం ఎక్కించడంతో ఆయన యూనివర్సిటీలో రెగ్యులర్ ఉద్యోగినని చెప్పుకుంటూ బ్యాంక్‌లను తప్పుదోవ పట్టించి కటకటాల పాలయిన సంఘటనలు ఉన్నాయి. అంతా కాకుండా, యూనివర్సిటీలో అభివృద్ధి అడ్డుపడే కార్యకలాపాలు సైతం చేసినట్లు ఆరోపణలు లేకపోలేదు.

సిబ్బంది లేక పోవడంతోనేనా..

శాతవాహన యూనివర్సిటీలో సిబ్బంది లేక అధికారులు ఒక దశలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో నుంచి ఈ ఇబ్బందులు ఉన్నా, తాము అధికారంలోకి వచ్చిన కొన్ని నాళ్లలోనే యూనివర్సిటీలకు ప్రత్యేక నిధులు కేటాయించి మంచి గుర్తింపు తెస్తామన్న ప్రభుత్వం సిబ్బందిని కేటాయించకపోవడంతో ఉన్న సిబ్బంది, కాంట్రాక్ట్ ఉద్యోగులతోనే కార్యకళాపాలు నెట్టుకొస్తున్నారు. యూనివర్సిటీ న్యాక్ గుర్తింపునకు పోవాలన్నా, ఇంకా అభివృద్ధి జరగాలన్నా ఉద్యోగులు ఉండి, అన్ని విభాగాలకు సరిపడా సిబ్బంది సైతం ఉండాలని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

అదనపు బాధ్యతలు అప్పగించాం

యూనివర్సిటీలో మొత్తం రెగ్యులర్ సిబ్బంది 15 మంది మాత్రమే ఉన్నారు. ఈ క్రమంలో కాంట్రాక్ట్ సిబ్బందికి అదనపు బాధ్యతలు మాత్రమే కేటాయించాం. పూర్తి స్థాయిలో సిబ్బంది కోసం ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరాం. ఇందులో రెగ్యులర్ సిబ్బంది 47 మంది, పార్ట్ టైమర్స్ 38 కోసం విన్నవించాం. దీనిపై ప్రభుత్వం నుంచి త్వరలోనే అనుమతి వస్తుందని నమ్మకం ఉంది.

- ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, వీసీ, శాతవాహన యూనివర్సిటీ

115 యూనిట్లు.. రూ.35,509 బిల్లు

మీటర్ రీడింగ్ సిబ్బంది ఇచ్చిన రూ. 35,509 బిల్లు

వెబ్‌సైట్‌లో తీసిన రూ. 401కి సంబంధించిన బిల్లు

- వెబ్‌సైట్‌లో చూస్తే రూ.401 మాత్రమే..
- హడలెత్తిన వినియోగదారుడు
- తప్పుడు బిల్లు కొట్టారని ఆవేదన
- తప్పుంటే సరిచేస్తామన్న అధికారులు

కరీంనగర్, జనవరి 16 (నమస్తే తెలంగాణ) : తాము వాడుకున్నది కేవలం 115 యూనిట్లు మాత్రమే.. కానీ, బిల్లు మాత్రం రూ.35,509 ఇచ్చారని కరీంనగర్‌కు చెందిన ఓ షో రూం నిర్వాహకుడు లబోదిబోమంటున్నాడు. ప్రతి నెల రూ.వెయ్యి లోపే బిల్లు వస్తుందని, ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో బిల్లు రావడం ఏంటని ఆందోళనకు గురైన సదరు వినియోగదారుడు ఎన్‌పీడీసీఎల్ వెబ్‌సైడ్‌లో చూడగా కేవలం రూ.401 మాత్రమే బిల్లు చూపిస్తోంది. మరీ తమకు ఇచ్చిన రశీదులో ఇంత పెద్ద మొత్తంలో బిల్లు ఎలా వచ్చిందో తెలియక అధికారులను సంప్రదించగా స్పందన లేదని వాపోతున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. కరీంనగర్ బైపాస్ రోడ్డు లోని హౌసింగ్‌బోర్డు కాలనీ సమీపంలో ఇసుజు వాహన షో రూం ఉంది. ఈ ఇంటి యజమాని ముప్పిడి హరికృష్ణ పేరిట ఇంటి నంబర్ 8-5-1/బీ/ఏ/1లో యూఎస్‌సీ నంబర్ 18016424తో మీటర్ ఉంది. అయితే, గత డిసెంబర్‌లో వాడుకున్న విద్యుత్‌కు ఈ నెల 13న అని ఒక బిల్లులో, 14న అని ఒక బిల్లులో మీటర్ రీడింగ్ తీసిన తేదీలు ఉన్నాయి. అయితే, మీటర్ రీడింగ్ తీసిన సిబ్బంది ఇచ్చిన బిల్లులో 3,150 యూనిట్ల చూపుతోంది. దీనికి అన్ని చార్జీలు కలుపుకుని రూ.35,434 బిల్లు వేశారు. ఇందులో ఎనర్జీ చార్జెస్ పేరిటనే రూ.34,060 వేశారు. ఇది కాకుండా ఇతర చార్జీలు కలిపితే ఈ వినియోగదారుడికి రూ.35,509 వచ్చింది. ఇంత పెద్ద మొత్తంలో బిల్లు ఎలా వస్తుందని నిర్ఘాంత పోయిన షో రూం మేనేజర్ మనోహర్ టీజీఎన్‌పీడీసీల్ వెబ్ సైట్‌లో బిల్లు యూఎస్‌సీ నంబర్ కొట్టి చూడగా కేవలం 115 యూనిట్లు మాత్రమే కాల్చుకున్నట్లు, దీనికి గాను రూ.326 బిల్ వచ్చినట్లు చూపిస్తోంది. ఇతర చార్జీలు కలిపితే రూ.401 చెల్లించాలని చూపిస్తోంది. వెబ్‌సైట్ బిల్లులో ఎనర్జీ చార్జెస్ కింద కేవలం రూ.100 మాత్రమే చూపిస్తోంది. కానీ, మీటర్ రీడింగ్ తీసిన సిబ్బంది చూపిన బిల్లులో మాత్రం రూ.34,060 చూపుతోంది. మీటర్ రీడింగ్ తీసే సిబ్బంది ఇచ్చిన బిల్లుకు, వెబ్‌సైట్‌లో చూపుతున్న బిల్లులో పెద్ద మొత్తంలో వ్యత్యాసం కనిపిస్తుండగా సదరు షో రూం సిబ్బంది ఒకరు అధికారులను సంప్రదించారు. పొరపాటును గమనించిన సిబ్బంది దీనిని డిలీట్ చేసినట్లు షో రూం మేనేజర్ మనోహర్ తెలిపారు. అయితే, మీటర్ రీడింగ్ తీసిన సిబ్బంది ఇచ్చిన బిల్లుపై రీడింగ్ తీసింది జనవరి 14 ఉంది. వెబ్‌సైట్‌లో మాత్రం జనవరి 13 చూపుతోంది. అంటే ఈ బిల్లు ఉద్దేశ పూర్వకంగానే తీశారని షో రూం మేనేజర్ మనోహర్ ఆరోపిస్తున్నాడు. విషయం తెలియక ఎవరైనా సామాన్యుల చేతికి ఈ బిల్లు వెళ్తే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నాడు. ఈ విషయాన్ని 'నమస్తే తెలంగాణ' సంబంధిత అకౌంట్స్ అధికారి అనిల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయం తన దృష్టికి రాలేదని, తమ వాళ్లు డిలెట్ చేసిన విషయం కూడా తనకు తెలియదని చెప్పారు. షో రూం నిర్వాహకులు తనను సంప్రదిస్తే పరిశీలించి తప్పుడు బిల్లు నమోదైనట్లయితే తొలగిస్తామని తెలిపారు.

తెలంగాణ యాత్ర సదన్ ఏర్పాటు చేయాలి

తెలంగాణచౌక్, జనవరి 16: అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరికి వెళ్తున్న భక్తుల సౌకర్యార్థం శబరిలో తెలంగాణ యాత్ర సదన్ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌కు గురువారం నగరంలోని ఆయన నివాసంలో కుల సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ అయ్యప్ప సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్ ఆనంద్ వినతిప్రతం అందజేశారు. వారు మాట్లాడుతూ, శబరి యాత్రలో రాష్ట్ర అయ్యప్ప భక్తుల ఇబ్బందులను తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ గుర్తించారని, ఆయన వినతి మేరకు కేరళ ప్రభుత్వం భక్తుల కోసం శబరిలో ఐదెకరాల స్థలాన్ని కేటాయిందన్నారు. సదరు స్థలంలో అయ్యప్ప స్వామి భక్తులకు మౌలిక సౌకర్యాలు,అన్నదానం సత్రం, వసతి గదుల నిర్మాణం చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరగా, వినోద్‌కుమార్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

నవోదయలో ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు

చొప్పదండి, జనవరి16: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఈ నెల 18న నిర్వహించే పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో గురువారం పరీక్ష విభాగం అసిస్టెంట్ కమిషనర్లకు ఒరియేంటేషన్ కార్యక్రమాన్ని ఇన్‌చార్జి డీఈవో అశోక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఈ నెల 18న నిర్వహించే పరీక్షకు 6,806 మంది విదార్థులు దరఖాస్తు చేసుకున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 34 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఉదయం 10గంటల లోగా పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని సూచించారు. హాల్ టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు.

డీఈ టెక్నికల్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతల స్వీకరిస్తున్న డీఈ ఉపేందర్

ముకరంపుర, జనవరి 16: కరీంనగర్ సర్కిల్ డీఈ (టెక్నికల్, సెఫ్టీ అధికారిగా) కంచనపల్లి ఉపేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎస్ఈ రమేశ్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. వరంగల్ కార్పొరేట్ కార్యాలయంలో డీఈ (ఎమ్మార్టీ అండ్ ఎనర్జీ ఆడిట్ అసెస్‌మెంట్) లో పని చేస్తున్న ఈయన అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్‌లో కరీంనగర్ డీఈ (టెక్నికల్) నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన డీఈని పలువురు డీఈలు, ఏడీఈ లు ఎస్ఏవో, పీవో, ఏవోలు, యూనియన్లు, అసోసియేషన్ల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

కరీంనగర్ క్లబ్ నూతన కార్యవర్గం

విద్యానగర్, జనవరి 16: కరీంనగర్ కలెక్టర్ అధ్యక్షన కరీంనగర్ క్లబ్ సెక్రటరీగా గంప వెంకట్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ జాయింట్ సెక్రటరీగా పీ మనోహర్ రావు, ట్రెజరీగా రమేశ్‌రెడ్డి, మేనేజింగ్ కమిటీగా మన్మోహన్‌రావు, రమేశ్‌రెడ్డి, డాక్టర్ రమణాచారి, వేణుమాధవ్, రాజేందర్, స్క్రీనింగ్ కమిటీ సభ్యులుగా వెంకటేశ్వర్లు, డాక్టర్ పీ కృష్ణ, రావికంటి కిశోర్, జిల్లా కమిటీ సభ్యులుగా డీ గోపాల్‌రావు, డాక్టర్ పీకే నాయుడు, గోపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కమిటీ 2025 నుంచి 2027 వరకు పని చేస్తుందని తెలిపారు. వెంకట్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ కరీంనగర్ క్లబ్ సెక్రటరీగా ఎన్నికైన గంప వెంకట్‌కు ఫౌండేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ సర్కారుపై నేతన్నల పోరుబాట

- 20న కలెక్టరేట్ల ముట్టడి
- 25న భారీ బహిరంగ సమావేశం
- సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగింపు
- నేత కార్మికుల సంఘం స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో చేనేత సమస్యలు పరిష్కారం కోసం నేత కార్మికులు కాంగ్రెస్ సర్కారుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామని నేత కార్మిక సంఘాల నాయకులు కూరపాటి రమేశ్, వీ శాంతికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 20న జిల్లా కలెక్టరేట్ల ముట్టడించి, ధర్నా తదితర కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దశలవారీగా జరగనున్న పోరాటంలో భాగంగా వచ్చే నెల 25న భారీ బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

చేనేత కార్మికుల డిమాండ్లు

- చేనేత వస్త్ర పరిశ్రమ కార్మికుల కోసం ఉపాధి, సంక్షేమ, అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి.
- అభివృద్ధి బోర్డులకు రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి.
- ప్రతి కార్మికుడికి రూ.5 లక్షల పెట్టుబడి సాయం అందించాలి.
- కాంగ్రెస్ సర్కారు నిలిపివేసిన త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని తిరిగి కొనసాగించాలి.
- ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలి.
- చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేయాలి.
- చేనేత సహకార సంఘాలు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలి.
- నూలు రంగుల సబ్సిడీ పథకం నగదు బదిలీ కొనసాగించాలి.
- ఇల్లులేని చేనేత కార్మికులకు హౌస్‌తో పాటు వర్క్‌షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలి.
- టెస్కో ద్వారా చేనేత సహకార సంఘాల్లో నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయాలి.
- అందుకోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి.

నిజామాబాద్ బల్దియా ఎదుట ధర్నా చేస్తున్న మెప్మా ఆర్పీలు

వేతనాలు చెల్లించాలని మెప్మా ఆర్పీల ధర్నా

కంఠేశ్వర్, జనవరి 16: వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట మెప్మా ఆర్పీలు ధర్నాకు దిగారు. ఆర్నెల్ల వేతనాలు విడుదల కాగా, ఐదు నెలలవి చెల్లించి, ఇంకో నెల వేతనం నిలిపి వేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఇప్పటిదాకా అన్ని సర్వేల్లో పాల్గొన్నామని, అనారోగ్య కారణాలతో కొంత మంది గైర్హాజరైతే వేతనాలు ఆపడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దీనిపై మెప్మా పీడీ రాజేందర్‌ను వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్నామని, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారిని సంజాయిషీ ఇవ్వాలని కోరామని చెప్పారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎజాజ్ ఖాన్

రేషన్‌కార్డు సర్వే అడ్డగింత

- జాబితాలో తమ పేర్లు లేవని గ్రామస్తుల నిరసన
- వెరిఫికేషన్ ప్రక్రియను బహిష్కరించిన తండావాసులు

కుంటాల, జనవరి 16 : నిర్మల్ జిల్లా కుంటాల మండలం దౌనెల్లిలో గురువారం రేషన్ కార్డు సర్వే చేస్తున్న ప్రభుత్వ సిబ్బందిని గ్రామస్తులు అడ్డుకున్నారు. దౌనెల్లి గ్రామ పంచాయతీలో దౌనెల్లి తండా, మహాదేవ తండా అనుబంధ గ్రామాలుగా ఉన్నాయి. ఈ తండాల్లో 1200కు పైగా జనాభా ఉండగా.. 100 మంది రేషన్‌కార్డుల కోసం అర్జీలు సమర్పించారు. దౌనెల్లికి 20, దౌనెల్లి తండాకు 22, గమ్మపూర్ తండాకు 5, మహాదేవ్ తండాకు నాలుగు కార్డులు మంజూరయ్యాయి. గురువారం రెవెన్యూ అధికారులు షార్ట్ లిస్టు అయిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేయడానికి వెళ్లారు. 51 మంది లబ్ధిదారుల పేర్లు మాత్రమే వెరిఫికేషన్ లిస్ట్‌లో ఉండడంతో గ్రామస్తులు అధికారులను నిలదీసి, వెరిఫికేషన్ ప్రక్రియను అడ్డుకున్నారు. అర్హులందరికీ కార్డులివ్వకుండా కొందరికే ఎలా ఇస్తారని మండిపడ్డారు. తహసీల్దార్ ఎజాజ్‌ఖాన్ వచ్చి గ్రామస్తులతో మాట్లాడగా వారు అర్జీని సమర్పించారు.

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం
1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068,
ఫోన్ నం.లు 040-29803086/3186, ఇ-మెయిల్ : ol.hyderabad@mca.gov.in
ఫారం నెం.63
(రూల్ 148(1) చూడండి)
గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో: అమరావతి వద్ద (ప్రారంభ అధికారపరిధి)
కంపెనీల చట్టం, 1956 విషయంలో
మరియు
పయనీర్ అల్లాయ్ కాస్టింగ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో
C.P. నం. 171/2011
తమ క్లెయింను నిరూపించుటకు క్రెడిటార్లకు (కార్మికులతో సహా)
నోటీస్ ప్రకటన
పైన తెలిపిన కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) యొక్క క్రెడిటార్లకు (కార్మికులతో సహా) తెలియజేయునదేమనగా కంపెనీల చట్టం, 1956 సెక్షన్ 530 క్రింద ప్రాధాన్యం ఇచ్చుటకు వారి సంబంధిత పేర్లు, చిరునామాలు మరియు డెట్ లేదా క్లెయిం మరియు ఏదేని టైటిల్ వివరాలతో నిర్ణీత ఫారంలో సదరు డెట్ లేదా క్లెయింను నిరూపించు అఫిడవిట్‌తో, **17 ఫిబ్రవరి 2025న లేదా ఆలోగా అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం, 1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068** వద్ద బట్వాడా లేదా సదరు తేదీలోగా అతనికి చేరువిధంగా అఫీషియల్ లిక్విడేటర్‌కు పోస్ట్ ద్వారా పంపించి పైన తెలిపిన కంపెనీపై వారి సంబంధిత డెట్స్ లేదా క్లెయింలను రుజువులను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం యొక్క అఫీషియల్ లిక్విడేటర్‌కు దాఖలు చేయవలసిందిగా వారికి తెలియజేయడమైనది. ఎవరేని క్రెడిటార్ పైన తెలిపిన విధంగా పరిమిత కాల వ్యవధిలోగా అతని/ఆమె/వారి అఫిడవిట్ రుజువును దాఖలు చేయుటలో విఫలమైతే అతని/ఆమె/వారి డెట్ రుజువు ముందు లేదా సందర్భాన్ని బట్టి సదరు పంపిణీ నుండి డివిడెండ్ పంపిణీ ప్రయోజనం నుండి మినహాయించబడును.
అఫీషియల్ లిక్విడేటర్ నుండి వ్రాతపూర్వకంగా నోటీస్ ద్వారా అతని/ఆమె/వారి రుజువును పంపిన ఎవరేని క్రెడిటార్ (కార్మికులతో సహా) స్వయంగా లేదా అతని/ఆమె/వారి అడ్వకేట్ ద్వారా సదరు నోటీస్‌లో తెలిపిన సదరు సమయం మరియు ప్రదేశం వద్ద సదరు డెట్ లేదా క్లెయిం విచారణకు హాజరు కావలెను మరియు అతని/ఆమె/వారి డెట్ లేదా క్లెయింకు అవసరమైన తదుపరి సాక్ష్యాలను దాఖలు చేయవలెను.
తేది: 13 జనవరి 2025
సం/-
(U.K.సాహూ, ICLS)
అఫీషియల్ లిక్విడేటర్,
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం,
హైదరాబాద్
గమనిక: నోటరీ చేయబడిన రూ.20/- నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై కంపెనీల (కోర్ట్) రూల్స్, 1959 లోని రూల్ 151, 152 మరియు ఇతర వర్తించు రూల్స్ క్రింద మద్దతునిచ్చే డాక్యుమెంట్లతో సహా సందర్భాన్ని బట్టి ఫారం నెం.66 లేదా ఫారం నెం.67లో క్లెయింను దాఖలు చేయవలెను.

మూడు యూనివర్సిటీల పీహెచ్‌డీ కోర్సులపై యూజీసీ నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 16: ప్రమాణాలకు అనుగుణంగా లేని పీహెచ్‌డీ డిగ్రీల కోర్సులను నిర్వహిస్తున్న రాజస్థాన్‌లోని మూడు విశ్వవిద్యాలయాలపై యూజీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయా యూనివర్సిటీల పీహెచ్‌డీ డిగ్రీల ప్రోగ్రాములపై అయిదేండ్లపాటు నిషేధం విధించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే తమ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని తెలిపింది. చురులోని ఓపీజేఎస్, అల్వార్‌లోని సన్‌రైజ్, ఝున్‌ఝునూలోని సింఘానియా యూనివర్సిటీలు ఆఫర్ చేసే పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌లో చేరొద్దని.. అవి చెల్లవని హెచ్చరించింది.

90 కోట్లు దాటనున్న ఇంటర్నెట్ యూజర్లు

న్యూఢిల్లీ: ఇంటర్నెట్ యూజర్ల సంఖ్య 2025లో 90 కోట్లు దాటే అవకాశం ఉందని 'ఇంటర్నెట్ ఇన్ ఇండియా రిపోర్ట్, 2024' అంచనా వేసింది. 2024లో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 88.6 కోట్లకు పెరిగింది. డిజిటల్ కంటెంట్ కోసం ఇండిక్ భాషల వినియోగం వృద్ధి చెందడంతో ఇంటర్నెట్ యూజర్లు 90 కోట్లు దాటిపోయే అవకాశం ఉందని అంచనావేసింది. ఇంటర్నెట్ యూజర్లలో 55 శాతం గ్రామీణ ప్రాంతాలవారే. వీరి సంఖ్య 48.8 కోట్లు.

కుంభమేళాపై స్టీవ్ జాబ్స్ లేఖకు రికార్డు ధర

న్యూఢిల్లీ: 'యాపిల్' సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ పందొమ్మిదేళ్ల వయసులో కుంభమేళాపై రాసిన లేఖ వేలంలో రూ.4.32 కోట్లు పలికింది. భారతలో ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే కుంభ మేళాకు తాను వెళ్లాలనుకుంటున్నానని దీనిలో రాశారు. 'శాంతి స్టీవ్ జాబ్స్' అని సంతకం చేశారు. స్టీవ్ అప్పట్లో ఉత్తరాఖండ్‌లోని నీమ్ కరోలీబాబా ఆశ్రమంలో ఏడు నెలలు గడిపారు. ఇంటికి వెళ్లిన తర్వాత, 'నేను గుండు చేయించుకున్నాను. భారతీయ కాటన్ వస్త్రాలను ధరించాను. చర్మం చాకొలెట్ బ్రౌన్-రెడ్ రంగులోకి మారింది' అని రాశారు. జాబ్స్ మరణించినప్పటికీ, ఆయన సతీమణి లారెన్ మహా కుంభ మేళాకు హాజరయ్యారు. ఆమె పేరును 'కమల'గా మార్చుకున్నారు. స్వామి కైలాసానంద గిరి వద్ద ఆధ్యాత్మిక సాధన చేస్తున్నారు.

RELOADED VERSION FROM TODAY IN THEATRES
మల్టిప్లెక్స్ టికెట్ ధర : 295/- 150/-, 350/- 200/-
సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI THEATRES విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
MYTHRI THEATRES రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
MIRAJ మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
MIRAJ మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
MIRAJ మీరజ్ సినిమాస్ - చందానగర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్‌యస్2 - వరంగల్
MYTHRI శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
MYTHRI కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం 11.00AM
సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
పివిఆర్ వేణు - నిజామాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
శాంతి 70 ఎ/సి - మరిపెడ
రంగ ఎ/సి - కోదాడ
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి
హిందీ వెర్షన్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ - శాలిబండ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX సత్వనెక్లిస్ మాల్స్ ఎ/సి - కవాడిగూడ
MYTHRI MOVIE DISTRIBUTORS LLP